క్లుప్తంగా

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వారి కుటుంబాలకు అండగా ఉంటామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. కోదాడ మండలంలోని గుడిబండలో ఇటీవల బావిలో పడి మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కాలతిరిపి నాగరాజు కుటుంబానికి పార్టీ తరఫున రూ.15 వేల ఆర్థికసాయాన్ని సోమవారం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండీ.రఫీ, ఇర్ల నరసింహారెడ్డి, తూమాటి నాగిరెడ్డి, ఝాన్సీ, ఇర్ల నరోత్తమరెడ్డి, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, యరగాని లక్ష్మయ్య, రామకృష్ణారెడ్డి, కుక్కడపు సైదులు, నాగరాజు తదితరులు ఉన్నారు.

పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చిలుకూరు : పోస్టల్ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ హుజూర్‌నగర్ సబ్ డివిజన్ అధికారి సురేష్ గౌడ్ అన్నారు. సోమవారం చిలుకూరు మండలంలోని జెర్రిపోతులగూడెం పోస్ట్ ఆఫీస్‌లో తపాలా శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ పథకాలపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.520 లకే రూ.10 లక్షల బీమా సౌకర్యం ఉందన్నారు. పోస్టల్ అధికారి కోటయ్య, కార్యదర్శి రెడ్డిమల్ల వెంకటేశ్వర్లు, బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ పెండెం శ్రీనివాస్, సిబ్బంది, పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మునగాల : సైబర్ నేరాలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని ఎస్‌ఐ బి.ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం మునగాల మండల కేంద్రంలోని న్యూప్రజ్ఞ పాఠశాలలో విద్యార్థులకు సైబర్‌నేరాలు, గంజాయి, మత్తు పదార్థాలతో జరిగే అనార్థాలపై పోలీసు కళాబృందంతో కలిసి నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సైబర్ మోసాలపై టోల్‌ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని, వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ కాంసాని కృష్ణమూర్తి, పోలీసు సిబ్బంది శివ, కళాబృందం ఇన్‌చార్జ్ ఎల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, చారి, నాగార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చిలుకూరు : మండలంలోని పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజురైన కల్యాణలక్ష్మి చెక్కులను సోమవారం తహసీల్దార్ కార్యాయలంలో తహసీల్దార్ ధృవకుమార్ అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పుష్పలత, ఆర్‌ఐలు మంత్రిప్రగడ సీతయ్య, శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మునగాల : మునగాల సబ్‌స్టేషన్ పరిధిలో గల 11 కేవీ ఇండస్ట్రియల్ లైన్‌కు మరమ్మతులు చేపడుతున్నందున మండల కేంద్రంలోని 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ వికాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న ఆర్‌ఎంపీ, పీఎంపీల సంఘం నాయకులు

నేరేడుచర్ల : నేరేడుచర్ల, పాలకీడు మండలాల ఆర్‌ఎంపీ, పీఎంపీల సంఘం నాయకుడు మలిగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని ఆ సంఘం నాయకులు సోమవారం పరామర్శించి శ్రీనివాస్‌రెడ్డి సతీమణి నీలిమాకు రూ.31,300 ఆర్థికసాయం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు భుజంగరావు, నాయకులు పిచ్చయ్య, కార్యదర్శి జానయ్య, సైదావళి, సైదులు, లింగయ్య, రామచంద్రయ్య, శ్రీరామాచారి, లక్ష్మణాచారి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

రైతు ఉత్పత్తిదారుల కేంద్రం ఏర్పాటు



రైతు ఉత్పత్తిదారుల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఓ అరుణ

మోతె : మండల కేంద్రంలో నేస్తం రూరల్, అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రభుత్వ రైతు ఉత్పత్తిదారుల కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారిని అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతు ఉత్పత్తిదారుల కేంద్రంలో లభించే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సతీష్, అధ్యక్షుడు బొక్క ఉపేందర్‌రెడ్డి, కోశాధికారి డి.రాములు, డైరెక్టర్లు ఉప్పుల జానయ్య, వీరన్న, రాంరెడ్డి, బి.నారాయణ, మల్లయ్య, సాలయ్య, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ: కొమరబండలోని పట్టణ ప్రకృతి వనంలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. అనంతరం కొమరబండలోని పట్టణ ప్రకృతి వనంలో ఆమె మొక్కలను నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం- పచ్చదనంను జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని గోవిందపురంలో స్వచ్ఛదనం- పచ్చదనం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిరోజూ శానిటేషన్ చేయాలన్నారు. సింగిల్ యూజ్ కవర్లు, బాటిళ్లు వినియోగించకుండా ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఇందిరాల రామకృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చదనంతో వాతావరణ సమతుల్యత

నేరేడుచర్ల : స్వచ్ఛదనం, పచ్చదనంతోనే వాతవరణ సమతుల్యత అని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. సోమవారం స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్లలోని మున్సిపల్ కార్యాలయం నుంచి శివాజీనగర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యవరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అలక సరితాసైదిరెడ్డి, కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు తాళ్లూరి సాయి, బాణోతు లలిత, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆర్పీలు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

హుజూర్‌నగర్‌రూరల్ : పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని బూరుగడ్డ మాచవరంలో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఇన్‌చార్జ్ కార్యదర్శి గిరిజాకుమారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, మాజీ ఉప సర్పంచ్ శీలం ఆదెమ్మ, నాయకులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో 'స్వచ్ఛదనం- పచ్చదనం'

మేళ్లచెరువు : మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా సోమవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పరిసరాలను శుభ్రపరిచారు. ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అస్గర్ అలీ, మండల ప్రత్యేక అధికారి పద్మ, ఏపీఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వీధులను శుభ్రంగా ఉంచాలి

మోతె : మండలవ్యాప్తంగా సోమవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి సీతారాంనాయక్ ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు వీధులు శుభ్రం చేయుట, దోమల నివారణ, పూర్తిస్థాయిలో మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలన్నారు. ఎంపీడీఓ ఆంజనేయులు, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం అందరి బాధ్యత

గరిడేపల్లి : స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల ప్రత్యేక అధికారి బి.శ్యాంసుందర్ ప్రసాద్, ఎంపీడీఓ సరోజలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో స్వచ్ఛదనం- పచ్చదనంను వారు ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో రోడ్ల వెంట కంపచెట్ల తొలగింపు, మురుగు కాల్వల శుభ్రం, చెత్తాచెదారం తొలగించుట, కుక్కల బెడద నివారణ చేపట్టాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాల, కస్తూరిబా పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పరిసరాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీఓ మౌలానా, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, రావుల వెంకన్న, సూదిరెడ్డి నర్సిరెడ్డి, సతీష్, ఏఎన్ఎం కవిత, అంగన్‌వాడీ టీచర్లు పెండెం మంగమ్మ, సరిత, శ్రీలక్ష్మి, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కోదాడరూరల్ : ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ రాంచందర్‌రావు అన్నారు. సోమవారం కోదాడ మండలంలోని చిమిర్యాల, నల్లబండగూడెం, కాపుగల్లులో నిర్వహించిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో మొక్కలు నాటారు. ఎంపీఓ పాండురంగన్న, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచాలి

చిలుకూరు : పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచాలని ఎంపీడీఓ గిరిబాబు అన్నారు. సోమవారం చిలుకూరు మండల కేంద్రంలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దోమల నివారణకు తప్పనిసరిగా మందు పిచికారీ చేయాలన్నారు. తహసీల్దార్ ధృవకుమార్, గ్రామ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, మహిళా సమాఖ్యా వీఓఏలు పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం- పచ్చదనం' ర్యాలీ

నడిగూడెం : స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం నడిగూడెం మండలంలోని కరివిరాలలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశుభ్రత, పచ్చదనంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్‌కుమార్, ఎంపీడీఓ ఎస్‌డి.ఇమామ్, త్రిపురవరం ప్రాథమిక వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, పశువైద్యాధికారి మాడుపల్లి రవికుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం – పచ్చదనం' ప్రారంభం

మునగాల : మండలంలో సోమవారం స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం ప్రారంభమైంది. మునగాల, బరాఖత్‌గూడెం గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలలో మండల ప్రత్యేక అధికారి శైలజ, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ పాల్గొని మాట్లాడారు. పరిశుభ్రతతో పాటు పచ్చదనాన్ని ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీఓ దారా శ్రీనివాస్, ఉపాధి హామీ ఏపీఓ శైలజ, గ్రామాల కార్యదర్శులు టి.చంద్రశేఖర్, డి.శ్వేత, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

మఠంపల్లి : మండల కేంద్రంతో పాటు పెదవీడు, రఘునాథపాలెం, చౌటపల్లి, మట్టపల్లితో పాటు తదితర గ్రామాల్లో సోమవారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు, పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ నిషేధం తదితర విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శులు మట్టయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్‌నాయక్, చంద్రశేఖర్, అంగన్‌వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : గోవిందపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది



నేరేడుచర్లలో ర్యాలీలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు



హుజూర్‌నగర్‌రూరల్ : వీధులు శుభ్రం చేస్తున్న ప్రత్యేకాధికారి, మాజీ ఎంపీపీ తదితరులు

24 గంటల విద్యుత్‌కు కట్టుబడి ఉన్నాం

- రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఉత్తమ్, చిత్రంలో కలెక్టర్ తేజస్ నందలాల్

మఠంపల్లి : వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతు, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మఠంపల్లి మండలంలోని బక్కమంతులగూడెం సమీపంలో గల త్రివేణినగర్ వద్ద రూ.2.50 కోట్లతో నిర్మించనున్న 33 బై 11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంత్రికి మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం రైతులతో జరిగిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. విద్యుత్ ఉప కేంద్రం కోసం ఈ ప్రాంత రైతులు దశాబ్దకాలంగా ఎదురుచూశారని, ఆ కోరిక నెరవేరనుందని తెలిపారు. మండలంలో అభివృద్ధి పనులకు రూ.107 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. సుల్తాన్‌పూర్‌తండా, చెన్నాయిపాలెం వద్ద చేపట్టిన సబ్‌స్టేషన్‌ల పనులు వేగంగా పూర్తిచేయాలని, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. అమరవరం, పెదవీడు ఎత్తిపోతల పథకాల మరమ్మతులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఆయకట్టు పెంచేందుకు మరిన్ని లిఫ్టులు అవసరమైతే మంజూరు చేస్తానన్నారు. మట్టపల్లి నుంచి హుజూర్‌నగర్ వరకు 24 కిలో మీటర్ల రోడ్డును మేర విస్తరించేందుకు రూ.80 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. దీంతో అంతరాష్ట్ర రహదారి అయిన ఈ రోడ్డులో ప్రయాణం తేలికవుతుందన్నారు. చౌటపల్లి నుంచి మేళ్లచెరువుకు డబుల్ రోడ్డుకు గాను రూ.10 కోట్లు, మఠంపల్లి నుంచి జాన్‌పహాడ్ డబుల్ రోడ్డుకు రూ.17 కోట్లు, చెన్నాయిపాలెం వద్ద వంతెనకు రూ.11.50 కోట్లు, వరదాపురం, రాఘవాపురంల వద్ద వంతెనలకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఎస్‌ఈ పాల్‌రాజ్, ఈఈ క్రిష్టారెడ్డి, డీఈలు వెంకటకృష్ణయ్య, నాయుడు, తహసీల్దార్ మంగా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంజీనాయక్, ఎల్లారెడ్డి, వీరారెడ్డి, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

ముక్త్యాల కాలువకు నీటి విడుదల



ముక్త్యాల బ్రాంచ్ కాలువకు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

మునగాల : మునగాల మండల కేంద్రం వద్ద గల నాగార్జునసాగర్ ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ నుంచి ముక్త్యాల బ్రాంచ్ కాలువకు ఎమ్మెల్యే పద్మావతి సోమవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాగర్ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో వరదనీరు రావడంతో ఈ యేడు రెండు పంటలు సమృద్ధి పండే అవకాశం ఉందన్నారు. ముక్త్యాల బ్రాంచి కాలువ చివరి భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు అందేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలు సాగర్‌నీటితో సస్యశ్యామలం కానున్నాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్పీ ఎస్ఈ నర్సింహా, ఈఈ సత్యనారాయణ, డీఈ రఘు, ఏఈ సత్యనారాయణ, వర్క్ ఇన్‌స్పెక్టర్లు జానీ, వెంకటనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఉప్పుల జానకిరెడ్డి, ఓరుగంటి రవి, కాంగ్రెస్ పార్టీ నడిగూడెం మండల అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, హుజుర్‌నగర్ మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలి



విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తున్న అన్నెం శిరీషాకొండారెడ్డి దంపతులు

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రతిఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం పరిధిలోని మిట్టగూడెం ప్రాథమిక పాఠశాలలో పది మంది విద్యార్థులకు అన్నెం వెంకటరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కోడలు, కుమారుడు తాజా మాజీ సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి సోమవారం సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ.. వేపలసింగారం నుంచి మిట్టగూడెంలోని పాఠశాలకు కిలోమీటర్నర దూరం పేద విద్యార్థులు నిత్యం కాలినడకన వెళ్తుండడంతో కొండారెడ్డి దంపతులు రూ.65 వేల విలువ గల 10 సైకిళ్లు అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం కొండారెడ్డి దంపతులను కాంప్లెక్స్ హెచ్ఎం బీరెల్లి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి గిరిజాకుమారి, నందిరెడ్డి సైదిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, హరిలీలాబ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభం ఊరేగింపు



ధ్వజస్తంభం ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

నేరేడుచర్ల : పట్టణంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయంలో ఈనెల 17, 18, 19 తేదీల్లో విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా ఆలయంలో ప్రతిష్ఠించేందుకు వరంగల్ నుంచి నేరేడుచర్లకు తీసుకువచ్చిన ధ్వజస్తంభాన్ని సోమవారం ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థల దాత కొణతం కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగన్న, శ్రీధర్, యామిని వీరయ్య, ఆకారపు వెంకటేశ్వర్లు, కొణతం ఆదిరెడ్డి, లక్ష్మారెడ్డి, సురేష్, దుర్గారావు, శ్రీనివాస్, వెంకటరమణరెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కనకరావు, వేణుగోపాల్‌రెడ్డి, వెంకటరామయ్య, ఎలయ్య, రమణ, వెంకటరమణారావు, గోపాలకృష్ణ, కోటేశ్వర్‌రావు, భరత్ ఉన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

గరిడేపల్లి : పాస్టర్స్ ఫెలోషిప్ హుజూర్‌నగర్ నియోజకవర్గ నూతన కమిటీని మండల కేంద్రంలోని కృపా ప్రార్థన మందిరంలో మండల గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి ఉదయ్ బాబు, చైర్మన్ మంద బెంజిమెన్ అధ్యక్షతన సోమవారం ఎన్నుకున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా కస్తాల సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాపోలు, ఉపాధ్యక్షులుగా కృపాదానం, జాకబ్, గౌరవ సలహాదారుడిగా ముత్తయి, ప్రధాన కార్యదర్శిగా గొల్లపూడి సామేలు, సహాయ కార్యదర్శిగా ప్రసాద్, కోశాధికారిగా ఆమోస్, కోఆర్డినేటర్స్‌గా ఇమ్మానుయేల్, సభ్యులుగా రమేష్, రాజు, జేమ్స్, జోసెఫ్, కోర్ కమిటీ చైర్మన్‌గా దయాకర్, రాజు, మాతంగి పీటర్, గౌరవ సలహాదారులుగా దేవ సహాయంలను ఎన్నుకున్నారు.

అపూర్వమైనది స్నేహబంధం



కేక్ కట్ చేస్తున్న ఇంపాక్ట్ హరివిల్లు సభ్యులు

నేరేడుచర్ల : అన్ని బంధాల్లో కన్నా అపూర్వమైనది స్నేహ బంధమని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేరేడుచర్ల హరివిల్లు అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలతాకోటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం నేరేడుచర్లలో ఇంపాక్ట్ హరివిల్లు ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు కందిబండ వాసంతి, రాచకొండ నాగలక్ష్మి, మాశెట్టి విశాల, కట్ట జ్యోతి, దొండపాటి జ్యోచతి, సుజాత, ఊర్మిళ, అరుణ, సునిత, మాధవి, కళ్యాణి, మమత, నిర్మల, శోభ, శ్రీదేవి, కళ్యాణి తదితరులు ఉన్నారు.

బంద్‌కు సహకరించాలి

మునగాల : రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 8న గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఒక రోజు సమ్మెలో భాగంగా సఫాయి బంద్‌కు సహకరించాలని సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీఓకు గ్రామపంచాయతీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం, తెలంగాణ జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బండారు గురవమ్మ, వాసిమేకల వెంకటేశ్వర్లు, ఎల్.నాగార్జున, మామిడి వెంకన్న, ఎం.రాజేష్, ఎస్.నాగరాజు, డి.రవి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ



హుజూర్‌నగర్ : క్రీడా దుస్తులు అందజేస్తున్న శాంతిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి

హుజూర్‌నగర్ : పట్టణంలోని జిల్లా పరిషత్ (క్యాంప్) ఉన్నత పాఠశాలలో పది మంది కబడ్డీ క్రీడాకారులకు సోమవారం నవనామి కన్‌స్ట్రక్షన్ వారి సహకారంతో శాంతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్, అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారులు, రిటైర్డు ఐఆర్ఎస్ అధికారి చందా సుధాకర్‌రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, హెచ్ఎం బీరెల్లి శ్రీనివాసరెడ్డి, పీడీ దేవిశెట్టి రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొనుగోడు జెడ్పీహెచ్ఎస్‌లో..

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని వాలీబాల్ క్రీడాకారులకు నవనామి కన్‌స్ట్రక్షన్స్ వారి సహకారంతో శాంతిరెడ్డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు, రెండు వాలీబాల్స్‌ను ఆ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చందా సుధాకర్‌రెడ్డి అందజేశారు. జిన్నారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శాంతిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు నర్సకుమారి, రాంప్రసాద్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల జెడ్పీహెచ్ఎస్‌లో..

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు సోమవారం నవనామి కన్‌స్ట్రక్షన్ సహకారంతో శాంతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు, వాలీబాల్ అందజేశారు. వ్యవస్థాపకులు చందా సుధాకర్‌రెడ్డి, సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, హెచ్ఎం బట్టు మధు, పీడీలు యాదగిరి, మైసయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నడిగూడెం : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న కోరారు. సోమవారం మండలంలోని కరివిరాలలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్య విస్తరణాధికారి సుదర్శన్, సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, మహేశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు రమాదేవి, గీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

నడిగూడెం : విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న కోరారు. సోమవారం కరివిరాల మోడల్ స్కూల్‌లో పలువురు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. ప్రస్తుత సీజన్‌లో కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్‌కె.షరీఫ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నేరేడుచర్ల : స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం నేరేడుచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, శౌరీ, వెంకటేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి, జానయ్య, మాధవి, భానుమతి, శ్రీనివాస్‌రెడ్డి, ఉమాపతి, శ్రీరామ్‌రెడ్డి, కోండయ్య, యాదగిరి, శ్రీనివాస్‌రావు, నగేష్, సరస్వతి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

బిడ్డకు తల్లిపాలే సురక్షితం

నేరేడుచర్ల : బిడ్డకు తల్లిపాలే సురక్షితమని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం నేరేడుచర్లలోని అంగన్‌వాడీ కేంద్రం- 5 ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్ పుష్ప, వార్డు అధికారులు పాపారావు, నాగుల్‌మీరా, ఏఎన్‌ఎం సునిత, ఆశా వర్కరు తులసి, పావని, ఆర్పీ నాగమణి తదితరులు ఉన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

మునగాల : పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మునగాలలో బీసీ విద్యార్థి సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థి సంఘం నాయకులు దొంతగాని నాగేశ్వరరావు, పరుశరామ్, ఉపేందర్, శివ, పండు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌గా రమేష్



నూతన చైర్మన్ రమేష్‌తో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

అనంతగిరి : మండలంలోని గోండ్రియాలలో గల శ్రీఉమామహేశ్వరస్వామి ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా ఏటుకూరి రమేష్ నియమితులయ్యారు. సోమవారం ఆలయ ఆవరణలో జరిగిన కమిటీ ఎన్నిక కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన చైర్మన్‌తో ప్రమాణస్వీకారం చేయించి మాట్లాడారు. ఉమామహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం ఉంటుందన్నారు. కాగా, ఆలయ కమిటీ సభ్యులుగా బండ్ల నాగమణి, శనగపాటి నాగమణి, మాగి కనకయ్య, నెల్లూరి వెంకటయ్య, చెన్నుపాటి పుల్లయ్య, వెలిశాల హనుమాచారిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, ప్రమోద్‌రెడ్డి, బాబునాయక్, నర్సింహారెడ్డి, నాగుల్ మీరా, బాబురావు, వెంకటప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

సైదులుకు నివాళి

గరిడేపల్లి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వార్డు సభ్యుడు నకిరేకంటి సైదులు మృతి పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. సోమవారం గరిడేపల్లి మండల కేంద్రంలో సైదులు గుండెపోటుతో మృతిచెందాడు. ఆయన మృతదేహంపై వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బండ నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ త్రిపురం జయమ్మ, టీడీపీ నాయకులు లింగారెడ్డి, కీసరి నాగయ్య, సుధాకర్‌రెడ్డి, అంజయ్య, బాల్దూరి సందీప్, పరమేష్, కృష్ణప్రసాద్, జయరాంనాయక్, వెంకటేశ్వర్లు, మాచర్ల రవి, హుస్సేన్, వెంకటేశ్వర్లు, మచ్చ శ్రీను తదితరులు ఉన్నారు.

మట్టపల్లిలో నిత్యకల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, ప్రాతకాలార్చన, నిత్యహోమం, మూలవిరాట్ స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లను నూతన పట్టువస్త్రాలతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవం, మాంగల్యధారణతో కల్యాణ తంతను పూర్తి చేశారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లను గరుడవాహనంపై ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. శివాలయంలో శ్రీపార్వతీ రామలింగేశ్వరస్వామికి ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో నవీన్‌కుమార్, అర్చకులు, భక్తులు ఉన్నారు.